ఎస్కేయూకి ఆర్థిక దన్ను

(మొదటి పేజీ తరువాయి)

అనుమతి పొందారు. ఆచార్య కుసుమకుమారి హయాంలో జరిగిన తప్పిదాలకు తాజాగా నిధులు మంజూరుచేయకపోతే విశ్వవిద్యాలయానికి ఎదురయ్యే ప్రతిబంధకాలను వివరించారు. నిధులు విడుదలకు అనుమతి పొందడంలో సఫలీకృతులయ్యారు.

పెండింగ్ నిధులకు మోక్షం

- గత రెండేళ్ల కిందమే మంజూరు కావాల్సిన నిధులు వర్సిటీ వీసీ జోక్యంతో ఎట్టకేలకు మంజూరుకావడానికి మార్గం సుగమమైంది.
- రూ.32 లక్షల విలువ చేసే అనుమతిలేని కొనుగోళ్లకు అధికారులు సంజాయిషీ ఇచ్చి వర్సిటీలో గతంలో నెలకొన్న పరిస్థితులు వివరించి నిధుల మంజూరుకు యూజీసీని ఒప్పించారు. ఈనేపథ్యంలో మరో రూ.2 కోట్లు బేసిక్ సైన్సు రీసెర్చ్(బీఎస్ఆర్)కి మంజూరుచేయడానికి అవకాశం ఏర్పడింది. ఈ నిధులతో పాటు విద్యార్థులు పరిశోధన చేసుకోవడానికి ఫెలోషిప్స్ మంజూరు చేస్తారు.
- మహిళా వసతిగృహాల్లో అదనపు భవనాలు నిర్మించడానికి రూ.కోటి తక్షణమే మంజూరు కానుంది.
- పదో ఆర్థిక ప్రణాళిక కింద మంజూరైన పోస్టులకు రావాల్సిన రూ.80 లక్షలు ఇవ్వడానికి ఆమోదం లభించింది.
- గత వీసీ రామారావు హయాంలో వర్సిటీ అభివృద్ధికి దాతల నుంచి రూ.2 కోట్లు సమకూర్చుకున్నారు. ఇలా నిధులు సమకూర్చుకుంటే యూజీసీ ప్రత్యేక పథకం కింద 25 శాతం నిధులు మంజూరు చేస్తుంది. ఈ పథకం కింద రూ.50 లక్షలు అందజేయనుంది.
- వర్సిటీ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు పూర్తి చేసుకున్నందున రూ.1 లక్ష అందజేస్తారు.
- 11వ ఆర్థిక ప్రణాళిక కింద రెండో విడత నిధులు రూ.5 కోట్ల మంజూరుకు యూజీసీ అనుమతి ఇచ్చింది.
- పన్‌టైం గ్రాంటు రూ.1 కోటి మంజూరు చేయడంతో పాటు పెండింగులో ఉన్న ఫెలోషిప్స్ ఇవ్వనున్నారు.

పద్మజారాణిని సన్మానిస్తున్న కృష్ణకుమారి తదితరులు

సన్మానం అందుకుంటున్న నరేష్

వరలక్ష్మికి సత్కారం

అనంత ఆనందం

(మొదటి పేజీ తరువాయి)

రంగస్థల నటి వరలక్ష్మి, జానపద కళాకారుడు వెంకటరామప్ప, సినీ నటుడు నరేష్‌ను కృష్ణకుమారి సన్మానించారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకుల్ని అలరించాయి. కళావాహిని వ్యవస్థాపకుడు వరం వెంకటేశ్వర్లు, కేసీపీ సిమెంట్స్ అధినేత పుల్లారెడ్డి, న్యాయవాది బీసీ ఓబిలేశప్ప, హెచ్ఎల్‌సీ ఎస్ఈ రవి, కార్యదర్శి రమేష్, ఉప కార్యదర్శి వరప్రసాద్, కోశాధికారి మారుతీరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకటరామప్పకు సన్మానం

జన చైతన్య యాత్రకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

ఉందని, ఎన్నో దఫాలుగా చెప్పినా వూడిక తొలగించలేదన్నారు. దోమలు పెరిగాయని ప్రజలు తెలిపారు. జిల్లా నేతలు జుగ్గయ్య చౌదరి, ఆలం నరసానాయుడు, నెట్టెం వెంకటేసు, శ్రీధర్ చౌదరి, ప్రకాష్‌నాయుడు, కృష్ణకుమార్, జయరాంనాయుడు, బీవీ వెంకట్రాముడు, కార్యదర్శులు బోయశీన, హంపాపురం జయప్ప, రాయల్ మురళీ, నెట్టెం బాలకృష్ణ, రాజారావు, బళ్లారి వెంకట్రాముడు, వీరాంజినేయులు, పవన్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకటప్ప, మణికంఠబాబు, నారాయణస్వామియాదవ్, సుబ్బారెడ్డి, అశోక్‌నగర్ శీను, నజీర్, రియాజ్, కార్గిల ఆది, మాజీ కార్పొరేటర్లు అమర్‌నాథ్, చంద్రశేఖర్, దేవళ్ల మురళీ, అంకె చంద్రశేఖర్, ఉంగరాలశీను, రమాదేవి, లక్ష్మిదేవి, పార్వతి, నూరాబీ తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలి

ఓబీసీ ఉద్యోగుల సంఘం

అనంత రవాణా విభాగం, డిసెంబరు 25 (న్యూస్‌టుడే): దేశంలో జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఓబీసీ ఉద్యోగుల సంఘం డిమాండ్ చేసింది. సంఘ జిల్లా గౌరవ సలహాదారు రమణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌రావు, ఉపాధ్యక్షుడు శ్రీధర్, కోశాధికారి బాబాఫకృద్దీన్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మంజునాథ్, రామకృష్ణ, రామ్మోహన్, ఓబుళేసు, పాండురంగయ్య, నాగమునిశేషప్పలు ఇక్కడ మాట్లాడారు. జనాభాలో 56శాతం ఉన్న ఓబీసీలకు మరింత రిజర్వేషన్ కల్పించాల్సింది పోయి, ఓబీసీ కోటాలో మైనార్టీలకు వాటా పంచాలని ప్రభుత్వం కుట్రపన్నిందని విమర్శించారు. తక్షణమే విరమించుకోవాలని సూచించారు. జనాభాకు అనుగుణంగా అన్ని రంగాలలో రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

ఓబీసీలు సమష్టిగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదింపాలని పిలుపునిచ్చారు. చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్ శాతం పెంచాలని డిమాండ్ చేశారు.

గోపాలమిత్రలను ఆదుకోండి

అనంతపురం అర్బన్: గ్రామ గ్రామాన తిరిగి పశువులకు వైద్య సేవలు అందిస్తున్న గోపాల మిత్రలకు ఆపదొస్తే ఆదుకునే వారు లేరు. జిల్లాలో పనిచేస్తున్న గోపాలమిత్రలు ఆరోగ్య రీత్యా అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. మీరయినా ఆదుకోవాలని గోపాల మిత్ర సంఘ నాయకులు మంత్రి రఘువీరారెడ్డిని కోరారు. ఆదివారం మంత్రిని కలిసి విన తిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించి, ప్రమాదాల్లో ఏదైనా జరిగితే ఆర్థికసాయం అందేలా కృషి చేయాలన్నారు. తిరుపాలరెడ్డి, జీవన్‌కుమార్‌రెడ్డి, పోతలయ్య, శ్రీరాములు, బసవరాజు, రాజబాబు మంత్రిని కలిశారు.



బస్తాలను లెక్కిస్తున్న తహసీల్దారు, సిబ్బంది

సబ్సిడీ బియ్యం రవాణా

అడ్డగింత

స్వాధీనం చేసుకున్న తహసీల్దార్

చిలమత్తూరు, డిసెంబరు 25 (న్యూస్‌టుడే): రేషన్ డిపో-2 నుంచి గుట్టు చప్పుడు కాకుండా తరలిస్తున్న 35 బస్తాల సబ్సిడీ బియ్యాన్ని స్థానికులు ఆదివారం ఉదయం అడ్డుకొని అధికారులకు అప్పగించారు. స్థానిక వైకాపా నాయకుడు సి.జగన్నాథ్‌కు చెందిన రెండోనెంబరు షాపు నుంచి 35 బస్తాల బియ్యాన్ని టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న విషయాన్ని స్థానికులు పసిగట్టారు. సంజీవరాయనిపల్లి క్రాస్‌లో అడ్డుకొని పోలీసులకు అప్పగించారు. తహసీల్దారు గోపాలకృష్ణ, ఆర్ఐ రెడ్డిశేఖర్, వీఆర్వోలు చౌకదుకాణంలో నిల్వ సరకు లెక్కగట్టారు. ఆర్వోను అనుసరించి 178.88 క్వింటాళ్ల బియ్యానికి 147.33 క్వింటాళ్లు ఉన్నట్లు తహసీల్దారు తెలిపారు. జనవరి ఒకటి వరకు విక్రయించాల్సి ఉండగా మిగతా 31.57 క్వింటాళ్లకు లెక్క తేలలేదన్నారు. డీలర్ సరైన సమాధానం ఇవ్వని కారణంగా దుకాణంలో సరుకు జప్తు చేసి హిందూపురం నివేదికను కలెక్టర్‌కు పంపినట్లు చెప్పారు. పెనుకొండ ఆర్డీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గిరిధర్, వీఆర్వోలు ప్రభాకరరావు, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

యువనేతకే పగ్గాలు!

◆ డీసీసీపై వీడిన సందిగ్ధత? ◆ ఐక్యత రాగంపై కసరత్తు

జిల్లా పరిషత్తు, డిసెంబరు 25 (న్యూస్‌టుడే): జిల్లా కాంగ్రెస్ పార్టీ పగ్గాలను యువనేతకు కట్టబెట్టనున్నారు. పార్టీ సంస్థాగత నిర్మాణం దృష్ట్యా యువకుడికే డీసీసీ పీఠాన్ని అప్పగించాలన్న నిర్ణయానికి అధిష్ఠానం వచ్చినట్లు తెలుస్తోంది. తాజా రాజకీయ సమీకరణాల నేపథ్యంలో గుంత కల్లు ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తా పేరును దాదాపు ఖరారు చేశారు. ఈమేరకు ఇక్కడి జిల్లా ముఖ్య నేతలకు సంకేతాలు అందాయి. ఏదైన కీలక పరిణామం చోటుచేసుకుంటే తప్ప, ఈ పేరు మారక పోవచ్చని తెలుస్తోంది. డీసీసీ పీఠంపై జేసీ వర్గం కూడా కన్నేసింది. ఈ క్రమంలో కాంగ్రెస్ రాజకీయాల్లో కొంతవరకు వేడి పుట్టింది. రానున్న సహకార, మున్సిపల్, ప్రాదేశిక, పంచాయతీ... తదితర స్థానిక సంస్థలతో పాటు రెండేళ్లలో వచ్చే శాసన, లోకసభ ఎన్నికలను కూడా దృష్టిలో ఉంచుకొని యువకులకే డీసీసీ పగ్గాలు ఇవ్వాలన్న కసరత్తు ఈనాటిది కాదు. ప్రస్తుత డీసీసీ అధ్యక్షుడు పాటిల్ వేణుగోపాల్‌రెడ్డికి వయస్సు మీదపడటంతో పార్టీ కార్యక్రమాలు చురుకుగా సాగలేదన్న వాదన ఉంది. ఇటీవల కాంగ్రెస్‌లో వర్గవిభేదాలు తార స్థాయికి చేరిన విషయం తెలిసిందే. జిల్లా కాంగ్రెస్ జేసీ, రఘువీరా వర్గాలుగా విడిపోయిందన్న చర్చ నడుస్తూనే ఉంది. ఈ వర్గాలను కలుపుకొని వెళ్లడంతో పాటు పార్టీని పటిష్ఠం చేసే నాయకుడు అవసరమన్న అభిప్రాయం రాష్ట్ర పార్టీ అధిష్ఠానంలో ఉంది.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం

నేడో...రేపో ఖరారు

కాంగ్రెస్ పార్టీలో చీలిక వచ్చిన తర్వాత కార్యకర్తల్లో నిర్వేదం, నిస్తేజం అలుముకుంది. దివంగత నేతల వర్ధంతులు, జయంతులు మినహా... ప్రజా ఉద్యమాలు, కార్యక్రమాలు నిర్వహణ దాదాపు శూన్యమనే చెప్పాలి. అందుకే కార్యకర్తల్లోనూ అసంతృప్తి, ఆవేదన గూడుకట్టుకుంది. ఈ క్రమంలో యువకుడికి పగ్గాలు అప్పగిస్తే కార్యకర్తల్లో నూతనోత్తేజాన్ని నింపుతారన్న ఆశ పార్టీ నాయకత్వంలో లేకపోలేదు. అన్ని కోణాల్లో ఆలోచించిన రాష్ట్ర నాయకత్వం మధుసూదన్ గుప్తానే ఎంపిక చేసే అవకాశాలు మెండుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఒకటి రెండు రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడనుంది. మరో వైపు... జేసీ వర్గం కూడా తమ అనుయాయులకే డీసీసీ పీఠం కావాలంటూ పావులు కదుపుతోంది. ఇప్పటికే ఆ వర్గం నుంచి జేసీ ప్రభాకర్‌రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. ఇందుకు తనదైన శైలిలో దివాకర్‌రెడ్డి వ్యూహం నడుపుతున్నారు. ఇదే క్రమంలో ఇటీవల పార్టీలో విలీనమైన ప్రరాపా నేతలు కూడా డీసీసీ పదవిపై ఆశలు పెట్టుకున్నారు. పీసీసీ నేత బొత్స, చిరంజీవిల ద్వారా ప్రయత్నాలు నడిపిస్తున్నారు. ఏఐసీసీ సైతం యువకులకే ప్రాధాన్యం ఇవ్వాలన్న ఆలోచన చేస్తోంది.

అనంత చిత్రావళి

శాంతి- దూకుడు, సుధ- రాజన్న, గంగ-డాన్ - 2, గౌరి-వంజా, గాయత్రి-రాజన్న గౌతమి-డ్యాం-2, రమేష్- 1979లో ఏం జరిగింది, రమణ- యవ్వనకోరికలు, రాజా- ఇలా.. అయితే.. ఎలా, నీలిమ-దడ, వెంకటేశ్వర- రతినిర్వేదం, త్రివేణి బిగ్ సినిమాస్- స్క్రీన్-1- శ్రీరామరాజ్యం, స్క్రీన్2: జల్సా, స్క్రీన్ 3- సోలో.

చికెన్ ధరలు

బ్రాయిలర్ -	1 కేజీ
దొడ్డబళ్ళాపూర్ (సుగుణ) లైవ్ -	రూ. 52
కోడిమాంసం -	రూ.120
కోడిమాంసం(స్కిన్‌లెస్) -	రూ.150
బోన్‌లెస్ -	రూ.230
హోల్‌సేల్ లైవ్ -	రూ.90
లిటైలర్ (లైవ్) -	రూ.100
నాటుకోడి (లైవ్) -	రూ.180
నాటుకోడి మాంసం -	రూ.230

మటన్ ధరలు

పాట్టేలు మాంసం-	కేజీ రూ.300
గొర్రె మాంసం -	రూ.260

చేపలు- కేజీ ధరలు

సాధారణ చేపలు	రూ.90లు
కట్లరూపు	రూ.140
బాంగ్డా -	రూ.170
బోన్‌లెస్ -	రూ.250
చందువా -	